పోలింగ్ కేంద్రాలు సందర్శించిన కలెక్టర్, జెసి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : మన పోలింగ్ బూత్ - మన ఓటు చైతన్య కార్యక్రమంలో భాగంగా పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ తో కలిసి తూర్పు నియోజకవర్గ పరిధిలో పలు పోలింగ్ కేంద్రాల తనిఖీ చేశారు. పెదవాల్తేర్లోని కొటక్, విశాలాక్షి నగర్ పరిధిలో బి.వి.కె. స్కూళ్ళలో ఏర్పాటు చేసిన కేంద్రాల సందర్శించారు. ఉత్తర నియోజకవర్గ పరిధిలో నక్కవాని పాలెంలో ఆర్వో డి.అఖిలతో కలిసి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పలు వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్, అధికారులకు పలు సూచనలు జారీ చేసారు.

అబద్దాల ప్రధాన నరేంద్ర మోడీ ఓడించండి.... ఆటో అండ్ మోటార్ రంగాన్ని కాపాడండి

ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డ్రైవర్‌కు పిలుపు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అక్కయ్యపాలెం ఎన్ హెచ్ ఫైవ్ రోడ్లో ఆటో డ్రైవర్ నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి వామనమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు కేలం శివ మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాన నరేంద్ర మోడీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో డీజిల్ పెట్రోల్ వంట గ్యాస్ నిత్య అవసర వస్తువులు ధరలు తగ్గిస్తామని, సంవత్సరానికి రెండు కోట్ల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని, విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని వెలికి తీసి దేశంలో ప్రతి పేద కుటుంబానికి 15 లక్షల రూపాయలు తన బ్యాంకులో వేస్తామని హామీ ఇచ్చి 10 ఏళ్ళు గడిచిన ఒక్క హామీలు కూడా అమలు చేయని ప్రధాన నరేంద్ర మోడీనీ ఈ ఎన్నికల్లో ఓడించాలని డ్రైవర్ కు పిలుపునిచ్చారు. ఆటోలు పై ఆధారపడి జీవిస్తున్న డ్రైవర్లకు బ్రతుకు రక్షణ లేకుండా చేసే 2023 నూతన మోటారు చట్టాన్ని 8 94 గజిట్ నోటిఫికేషన్ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 21 31 రద్దు చేయాలని, భారీగా పెంచిన డీజిల్ పెట్రోల్ వంట గ్యాస్ నిత్యం శ్రమ వస్తుందని తగ్గించాలని, ఆటో మోటార్ వాహనాలపై పెండింగ్లో ఉన్న పోలీస్ ఈ చలానా రద్దుచేసి డ్రైవర్ జీవనోపాధి కల్పించాలని కోరారు. ఆటో అండ్ మోటార్ కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ పెన్షన్ తో కూడిన సంక్షేమ బోర్డు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న శాసనసభ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రజాప్రతినిధులు ఆటో అండ్ మోటార్ కార్మికులకు జీవనంపాటి లేకుండా చేసే కొత్త చట్టాలు జీవోలను రద్దు చేస్తామని డ్రైవర్లకు సంక్షేమ బోర్డు అమలు చేస్తామని ఎన్నికల ప్రచార సభల్లో చెప్పాలని కోరారు. లేనిపక్షంలో 2029 ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా 175 అసెంబ్లీ స్థానాలకు 25 పార్లమెంటు స్థానాలకు ఆటో ఆటో అండ్ మోటార్ వాహనం డ్రైవర్లు ఇండిపెండెంట్ అభ్యర్థులుగా పోటీ చేస్తారని హెచ్చరించారు. స్వయం ఉపాధి పథకం కింద జీవనం సాగిస్తున్న ఆటో అండ్ మోటార్ వాహన కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు .ఈ ధర్నాలో వి శంకరు, నూకరాజు, జి నందీశ్వరరావు, శివ, పులవాడ బాలు, చింతపల్లి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పర్సనల్ మేనేజ్‌మెంట్ సెంట్రల్ రీజియన్ హెచ్.ఆర్ కాన్ఫరెన్స్ గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పర్సనల్ మేనేజ్‌మెంట్ విశాఖ చాప్టర్ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌తో కలిసి సంయుక్తంగా సెంట్రల్ రీజియన్, విశాఖ పట్నం స్టీల్ ప్లాంట్, యొక్క తెన్నేటి విశ్వనాథం ఆడిటోరియం విశాఖపట్నంలో 26 .04.2024 న ఒకరోజు కాన్ఫరెన్స్‌ను నిర్వహించ నుందని అదికార్లు పేర్కొన్నారు. ఈ కాన్ఫరెన్స్ యొక్క థీమ్ అభ్యాసాల ద్వారా సంస్థ యొక్క రూపాంతరం లో ఉద్యోగుల అనుభవం మరియు ఉద్యోగుల పాత్ర. రీజినల్ వైస్ ప్రెసిడెంట్, శేషగిరిరావు కార్యదర్శి. మురళీ ధరరావు సమక్షంలో డైరెక్టర్ (పర్సనల్), డాక్టర్ ఎస్.సి పాండే చే ఛాంబర్స్‌లో కాన్ఫరెన్స్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్ఐఎన్ఎల్ డైరెక్టర్ (పర్సనల్) మరియు నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ పెర్సనల్ మేనేజ్మెంట్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు అయిన డాక్టర్ ఎస్‌సి పాండే ఈ కార్యక్రమాన్ని విజయవంతం అవ్వాలని ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులకు సూచించారు. సెంట్రల్ రీజియన్ పరిధిలో తెలంగాణ,, మహారాష్ట్ర, ఒడిశా ఛత్తీస్ గఢ్‌లోని 10 చాప్టర్ వున్నాయి. ఈ కాన్ఫరెన్స్ సెషన్‌లను హ్యూమన్ రిసోర్సెస్ పరిశ్రమ కు చెందిన నిపుణులు, ప్రసిద్ధ విద్యా వేత్తలు మరియు హెచ్‌ఆర్ ప్రొఫెషనల్స్ నిర్వహిస్తారని అన్నారు. వివిధ పబ్లిక్/ప్రైవేట్ సంస్థల నుండి అనేక మంది హెచ్‌ఆర్ ప్రొఫెషనల్స్ ఈ కాన్ఫరెన్స్‌కు ప్రతినిధులుగా హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ కాన్ఫరెన్స్ ప్రస్తుత హెచ్‌ఆర్ లో విభాగల్లో ఉన్న వివిధ సమస్యలపై దృష్టి సారిస్తుందని అన్నారు. , హెచ్‌ఆర్ ప్రొఫెషనల్స్‌కు వారి వృత్తిపరమైన కెరీర్‌లో సహాయపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్ గాంధీ, విశాఖ చాప్టర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు తదితర్లు పాల్గొన్నారు.

గీతం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

విశాలాంధ్ర - మధురవాడ : స్థానిక సాగర్ నగర్ గ్రామంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో ఆదివారం తేదీ 31. 03 .2024 నా మారనత చిల్డ్రన్ హెూమ్ లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్తరణ్ దాస్ పాల్గొని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో మానసిక వికలాంగులకు వివిధ రకాల సేవలను, ఆటపాటలు నిర్వహించి రెండు రోజులు పాటు వికలాంగులకు సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఫార్మసీ ప్రొఫెసర్ ఎస్ రాజా, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సుమంతో మండల్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని పరిరక్షించుకోవడమే ఎన్‌డీఏ కూటమి లక్ష్యం : పల్లా శ్రీనివాస్

విశాలాంధ్ర - గాజువాక : వ్యవస్థలను అద్దుపెట్టుకొని నవ్యాంధ్రప్రదేశ్ను దేశంలోనే నవ్వులపాలు చేసిన జగన్మోహన్ కబంధహస్తాల నుండి ఈ రాష్ట్రాన్ని పరిరక్షించుకోవడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని గాజువాక నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి పల్లా శ్రీనివాస్ రావు అన్నారు. ఆదివారం 70వార్డ్ ఎన్‌డీఏ కూటమి ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చిన మరుక్షణమే. బాబు సూపర్ సిక్స్ ద్వారా అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని అన్నారు.సంక్షేమ పథకాలు నేరుగా ఇంటికి తీసుకువచ్చే ఒక బృహత్తరమైన పథకాలతో నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాబోయే ప్రభుత్వం పని చేస్తుంది అని చెప్పారు. కక్షలు, కుట్రలు, విధ్వంసాలు, అవినీతి, దోపిడి లేని విలువలతో కూడుకున్న పరిపాలన అందిస్తామని భరోసా ఇచ్చారు. నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, మోడీ నాయకత్వంలో ఉన్న కూటమి అభ్యర్థుల్ని ఆశీర్వదించాలని ఇంటింటికి వెళ్లి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన గాజువాక ఇంచార్జ్ కోన తాతారావు, జనసేన రాష్ట్ర పార్టీ నాయకులు గడసల అప్పారావు, గంధం వెంకట్రావు, జీవీఎంసీ కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, సవన్యకర్త ప్రసాదుల శ్రీనివాస్ రావు, టిడిపి వార్డు ఇన్చార్జ్.చట్టి గోపీ, వార్డ్ అధ్యక్షులు కోయిలాడు శంకరరావు, జనసేన వార్డు అధ్యక్షురాలు లంక మురళి దేవి, బిజెపి వార్డు ఇన్చార్జ దీనకొండ పావని, వార్డు టిడిపి నాయకులు రోమాలు శ్రీనివాసరావు. ఆడారి రామకృష్ణ. బొడ్డేటి రమణ.. గోమాడ వాసు. జనసేన నాయకులు గవర సోమశేఖర్. రౌతు గోవిందరావు శాలిని. టిడిపి నాయకులు. అనంత్ లక్ష్మి. తమిన విజయ్ కుమార్. తమరు శివప్రసాద్ అధిక సంఖ్యలో మహిళలు. టిడిపి. జనసేన. బిజెపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గండీ బాబ్జీని అభినందించిన వంశీకృష్ణ

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ టిడిపి సిటీ కార్యాలయంలో టిడిపి పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన గండి బాబ్జిని అభినందించారు. శాలువా కప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చి అభి నందనలు తెలిపారు.ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని కోరారు.ఆయా పార్టీల సంబంధాన్ని మరింత బలోపేతం చేసి తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించడానికి అహర్నిశలు శ్రమించాలని అన్నారు.

ఘనంగా శ్రీ సాయి విద్యానికేతన్ వార్షికోత్సవం

విశాలాంధ్ర - పెదగంట్యాడ : శ్రీనివాస నగర్, డ్రైవర్స్ కాలనీ, పాతరాజువాకలో గల శ్రీ సాయి విద్యానికేతన్ 25వ వార్షికోత్సవం ఈరోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రవికిరణ్ ఈదర(ఐ ఆర్ ఎస్), ఎడిషనల్ డైరెక్టర్ జనరల్(ఎన్ ఎ సి ఐ ఎన్) ముఖ్య అతిధిగా విచ్చేసి నేటి విద్యావిధానాన్ని విద్యార్థులకు, తల్లి దండ్రులుకు వివరించారు. మరో అతిధి రామ్ నరేష్ బిర్లంగి (ఫారెస్ట్ రేంజ్ అధికారి)లక్ష్యాలు ఏర్పరచుకొని వాటి సాధన కోసం కృషిచేయలన్నారు. శ్రీ ఎం శ్రీనివాసరావు (ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గాజువాకా)మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్ కు దూరంగా ఉంటేనే మంచిదని సూచించారు. కార్యమాన్ని ముందుగా జిప్సా అధ్యక్షుడు పాలవలస భాస్కర రావు, కార్యదర్శి బి శ్రీనివాసరావు. కోశాధికారి ఎస్ శ్రీనివాసరావు , స్టేట్ సెక్రటరీ యమ్. సత్యనారాయణ మరియు శ్రీ సాయి విద్యానికేతన్ డైరెక్టర్ శ్రీ ఎన్ రవికుమార్ లు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, యూకేజీ చిన్నారకు పట్టాలు అందించి స్నాతకోత్సవం నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యమాలతో ప్రాంగణం హెూరెత్తించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు తల్లిదండ్రులు , వివిధ పాఠశాలల డైరెక్టర్స్ పాల్గొన్నారు పాల్గొన్నారు.

వైసీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా మల్ల శ్రీనివాస్ నాయుడు

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ వైఎస్ఆర్సిపి రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా మల్ల శ్రీనివాస్ నాయుడు నియ మితులైన సందర్భంగా జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు ను కలిశారు. ఈ సందర్భంగా బెహరా మల్ల శ్రీనివాస్ నాయుడు ను సాలువాతో సత్కరించి అభి నందించారు. ఈ కార్యక్రమంలో ముకేందర్రావు, కాళ్ల మురళి, కంపర సత్తిబాబు, కంపర కోటేశ్వరరావు, బండారు శ్రీనివాసరావు, కంపర రామకృష్ణ, మండల సురేష్ వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

ఋషికొండ బీచ్‌లో యువకులను కాపాడిన లైఫ్ గార్డులు

విశాలాంధ్ర - సాగర్ నగర్ : రుషికొండ సముద్ర తీరంలో మునిగిపోతున్న హైదరా బాదు కు చెందిన ఇద్దరు యువ కులను ఆదివారం జీవీఎంసీ లైఫ్ గార్డులు రక్షించి వారి ప్రాణాలను కాపాడారని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. రుషికొండ సముద్ర తీరంలో హైదరాబాదు ప్రాంతానికి చెందిన రాజు వయస్సు 26, సునీల్ కుమార్ వయస్సు 25 సముద్రంలో స్నానాలకు వెళ్లి అలలకు చిక్కుకొని లోపలికి వెళ్ళిపోతు కేకలు పెడుతున్న వారిని జీవీఎంసీ లైఫ్ గార్డులు సతీష్ ,రాజు సకాలంలో స్పందించి వారిని రక్షించి, ఒడ్డుకు చేర్చి వారి ప్రాణాలను కాపాడారని కమిషనర్ తెలిపారు. విశాఖ నగరానికి విచ్చేస్తున్న సందర్శకులు, పర్యాటకులు, నగర ప్రజలు నగరంలో గల సముద్ర తీర ప్రాంతాల్లో సరదాగా స్నానాలు చేసేందుకు వెళ్ళి ప్రాణాలను పోగొట్టుకుంటున్నారన్నారు. జీవీఎంసీ ఏర్పాటుచేసిన లైఫ్ కార్డులు నిత్యం నిఘాతో పరిశీలిస్తూ వారి ప్రాణాలను కాపాడుతున్నారని ఆయన తెలిపారు. బీచ్ అందాలను ఆహ్లాదకరంగా ఆస్వాదించాలని, సముద్ర లోతుల్లోకి వెళ్లి ప్రాణాలను పోగొట్టుకోరాదని కమిషనర్ సందర్శకులకు పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

టీడీపీ ఎంపీ అభ్యర్థి భరత్‌ను కలిసిన గరే గురునాథ్

విశాలాంధ్ర - కొమ్మది : విశాఖ ఎంపీ అభ్యర్థిగా భారత్ పేరును ఖరారు చేసిన సందర్భంగా. కలిసి కంగ్రాట్స్ చెప్పిన విశాఖ పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు గరే గురునాథ్ ఆధ్వర్యంలో ఆరోవార్డు బిసి సెల్ అధ్యక్షులు రెడ్డి సత్యనారాయణ బూత్ ఇంచార్జిలు కుప్పక రామక్రిష్ణ కొల్లి బాబ్జి రౌతు వెంకటరమణ పొతిన నాయుడు ఆరో వార్డు నుంచి కలసి భారీ మెజార్టీగా విజయానికి కృషి చేస్తామని తన నివాసం వద్ద పాల్గొనడం జరిగింది.

ఏయూ పై కళ్ళున్న కబోదిల దుష్ప్రచారం...!

నిర్మాణ సామాగ్రి పై అనవసర రాద్ధాంతం

వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి :

ఏయూ ఇంజినీరింగ్ శాఖ అధికారులు

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఆంధ్ర విశ్వవిద్యాలయం భూముల పరిరక్షణకు, వర్సిటీ ఆస్తుల సంరక్షణతో పాటు వివిధ భవనాలకు ప్రహరీ, ఇతరత్రా నిర్మాణాలు కొనసాగించడానికి గాను వర్సిటీ కి రాళ్లు, పిక్క మట్టి ను తీసుకురావడం జరిగిందని దీన్ని కూడా తప్పుపడుతూ కొంతమంది అసత్య ఆరోపణలు చేయడం నీచమైన చర్యని ఏయూ ఇంజనీరింగ్ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఏయూ ఇంజనీరింగ్ విభాగం డీన్ ఆచార్య కె.శ్రీనివాస రావు, యూనివర్సిటీ ఇంజనీర్స్ ఆర్.శంకర రావు, డి.రాజ శేఖర రాజు మీడియాతో మాట్లాడుతూ కొంతమంది దాతలు ఇచ్చిన సామాగ్రిని వర్సిటీలో పలుచోట్ల నిర్మాణాలకు వినియోగించే కారణంతో అందుబాటులో ఉంచుకుంటే, అదేదో వ్యర్థాలు వర్సిటీలో వచ్చి పడిపోతున్నాయని అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. అనవసర రాజకీయాలు చేస్తూ, యూనివర్సిటీ అభివృద్ధిపై కూడా బురద చల్లడం ఏంటని ప్రశ్నించారు. యూనివర్సిటీలో భవనాలు నిర్మించకూడదా... గోడలు కట్టకూడదా... ప్రహరీలు ఉండకూడదా.. వర్సిటీ భూముల రక్షణ కోసం చర్యలు చేపట్టకూడదా... అభివృద్ధి కార్యక్రమాలు మీరు అడ్డుకోవడం ఏంటని దుయ్యబట్టారు. అవకాశం ఉంటే యూనివర్సిటీ అభివృద్ధికి సహకరించాలని, లేదంటే మౌనంగా ఉండాలని, ఎవరైనా దాతలు యూనివర్సిటీకి సహకారం అందిస్తే మీకేంటి బాధని ప్రశ్నించారు. యూనివర్సిటీ ఉన్నతాధికారులు గాని, ఇతర అధికారులు సొంత ఇంటికో, వారి స్వలాభానుకో దాతలు ఇచ్చిన సామాగ్రి వినియోగించట్లేదనే అనే విషయం గమనించాలన్నారు. యూనివర్సిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను కావాలంటే వచ్చి పరీక్షించుకోవచ్చు అని సవాలు విసిరారు. కళ్ళు ఉండి కూడా వాస్తవాలను చూడకున్నా, అక్కసుతో కొంతమంది రాజకీయ నాయకులకు వత్తాసు పలుకుతూ యూనివర్సిటీ పరువు తీసేలా ప్రవర్తించడం దారుణం అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన పలువురు విద్యార్థులు భావి జీవితానికి బంగారు బాటలు వేస్తూ, అభివృద్ధి క్రమంలో పరుగులు పెడుతున్న యూనివర్సిటీని చూసి ఓర్వలేక, కొన్ని ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు పన్నుతున్న కుట్రలో మిగిలిన వారు భాగం కావడం దారుణమన్నారు. వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని, నిజా నిజాలు తెలుసుకునే విచక్షనే ఉంటే.. యూనివర్సిటీలో ఎక్కడ ఏమి వుంది, ఆయా సామాగ్రి దేనికి ఉపయోగిస్తున్నారు అనేది తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యార్థులకు, నగర ప్రజలకు ఉపయుక్తంగా ఏయూలో క్రీడా మైదానాలను అభివృద్ధి చేయడం కనిపించడం లేదా అని ప్రశ్నించారు. వర్సిటీలో దశాబ్దాలుగా అసాంఘిక శక్తులకు అడ్డాగా ఉన్న తుప్పలుతో కూడిన స్థలాన్ని నగరప్రజలకు ఉపయుక్తంగా మైదానంగా దాతల సహకారంతో అందుబాటులోకి తీసుకురావడం మర్చిపోయారా.. నగరానికి చెందిన యువకులు పెద్ద ఎత్తున ఆయా మైదానాల్లో ఆడుకోవడం కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పుడున్న వాటిని మరింత అభివృద్ధి చేసి పూర్తిస్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో క్రీడల నిర్వహణకు ఉపయుక్తంగా మైదానాన్ని అభివృద్ధి చేసే దిశగా గతకొంత కాలంగా పనిచేస్తున్నామన్నారు. యూనివర్సిటీ వ్యవహారాలపై అనవసర ఆరోపణలు చేసే వారు, ఇక్కడికి వచ్చి ప్రత్యక్షంగా జరుగుతున్న పనులు పరిశీలించి మాట్లాడాలని హితవు పలికారు.

భీమిలి జనసేన సీటుపై నీళ్లు జల్లారు : జనసేన నాయకులు ఆవేదన

విశాలాంధ్ర - ఆనందపురం : మొదటినుంచి జనసేన భీమిలి నియోజక వర్గం సీటు జనసేనకేనని గురించి మసి పూసి మారేడు కాయ చేశారని మండల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు ఆది వారం మండల పార్టీ ప్రెసిడెంట్ తమ్మిన అప్పలరాజు ఆధ్వర్యంలో తన నివాసం వద్ద ఏర్పాటుచేసిన మండల కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా ఇంచార్జ్ డాక్టర్ సందీప్ పంచకర్ల విచ్చేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు తమ తమ అభిప్రాయాలను ఇన్చార్ దృష్టికి తీసుకెళ్లారు ఇన్నాళ్లుగా జనసేన పార్టీలో మీతో పాటు మేము బలంగా పని చేసాము కానీ ఈరోజు భీమిలి నియోజకవర్గం లో జనసేనకి కాకుండా కూటమి లో టిడిపికి టికెట్ కేటాయించడంపై జనసేన క్యాడర్ ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన పార్టీని భీమిలి లో 2019 సంవత్సరం లో 25000 ఓట్లు సాధించామని కూటమిలో భాగంగా జనసేనకు చీకటి కేటాయిస్తే అత్యధిక యువత ఓటుతో భారీ మెజార్టీతో గెలుస్తామని ఇన్చార్జికు మండల కమిటీ నాయకులు భరోసా కల్పించారు. మరల ఒకసారి పునరా ఆలోచన చేసి పవన్ కళ్యాణ్ గారితో భీమిలి జనసేన టికెట్‌ను సందీప్ గారి కేటాయించాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారికి దృష్టిలో ఉంచి ఇన్నాళ్ళుగా పార్టీ కోసం కష్టపడే వారికి ప్రాధాన్యం కల్పించవలసిందిగా మండల జనసేన నాయకులు ఇంచార్జ్ సందీప్‌కి గుర్తు చేశారు. అలాగే కూటమిలో భాగంగా తమ తమ అభిప్రాయాలను తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శ్రీనుబాబు, కృష్ణయ్య మండల పార్టీ ప్రెసిడెంట్ తమ్మినఅప్పలరాజు, ప్రధాన కార్యదర్శి కోరుకొండ మూర్తి, ఉపాధ్యక్షులు బాలు, శివకృష్ణ, కృష్ణ, కార్యదర్శులు డాక్టర్ పి.సన్యాసిరావు, బంగారు నాయుడు, ప్రశాంత్, ఆల్తి రాజు, కుప్ప రామలక్ష్మి, తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.

యజ్ఞ భగవానుని దర్శించుకున్న రాష్ట్ర ప్రిన్సిపాల్ సెక్రటరీ

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారి చెంత 5 వ రోజు దిగ్విజయంగా స్వామి వారి సుదర్శన నరసింహ మహా యజ్ఞం జరిగింది. రాష్ట్ర సాధారణ, ఆర్థిక శాఖ అత్యున్నత కార్యదర్శి ముత్యాలరాజు, భారత క్రికెటర్ గంగూలీ తదితర ప్రముఖులు యజ్ఞ భగవానుని దర్శించుకున్నారు. సర్వాభరణాలతో ఉత్సవ మూర్తులు గోవింద రాజు స్వామి శ్రీదేవి భూదేవి లను ఒక పల్లకిలో అధిష్టింపజేసి ఓ పల్లకిలో శ్రీ సుదర్శన చక్ర పెరుమాళ్ ను యజ్ఞశాలకు తిరువీధిగా తీసుకొచ్చి స్వామివారి ఉత్సవ మూర్తులను అదిష్టంపజేశారు. పిదప అర్చకులు భక్తులకు గోత్ర నామాలతో పూజలు జరిపించి వారికి యజ్ఞ ప్రసాదం, భోజన సదుపాయం కల్పించారు. యజ్ఞంలో పాల్గొన్న ఉభయ దాతలకు దేవస్థానం తరపున యజ్ఞ ప్రసాదము అప్పన్న స్వామి రాగి ప్రతిమ అందజేశారు. యజ్ఞం మహా పూర్ణా హుతిలో భక్తులు పాల్గొన్నారు ఆలయ ఈవో ఎస్ .శ్రీనివాస్ మూర్తి ఆధ్వర్యంలో అర్చక పరివారం, వేద పండితులు అధ్యాపకులు ఆయా కార్యక్రమాల్లో ఉభయ దాతలు స్వామిని దర్శించికున్నారు.

జగనన్నకు మీ ఆశీర్వచనాలు అందించండి : ఎమ్మెల్యే వాసుపల్లి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : గంగపుత్రుల మత్స్యకారులను జగనన్న ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఉదయం కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, వార్డు అధ్యక్షుడు పోతు స్వామి, మాజీ కార్పొరేటర్ చింతపల్లి పోతురాజు,మండల అధ్యక్షుడు గనగళ్ల రామరాజు, అశోక్, ఆధ్వర్యంలో ఫిషింగ్ హార్బర్లో వైసిపి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు పర్యటించారు. ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మత్స్యకారులకు అభివాదం చేస్తూ సాగిన యాత్రలో మత్స్యకార మహిళలను, బోటు కళాశీలను, మత్స్యకార అసోసియేషన్ నాయకులను, బోటు యాజమాన్యాల ప్రతినిధులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న ఆర్థిక భరోసా పట్ల ఎంతగానో వీరంతా ప్రేమ ఆప్యాయతలు చూపిస్తున్నారని అన్నారు. 50 సంవత్సరాలకే పెన్షన్ అందించేందుకు పోరాటం చేసి సాధించిన ఇక్కడి స్థానిక ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కున్న ఆదరణ చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు. విశాఖ ఆడపడుచు గా పార్లమెంటరీ అభ్యర్థిగా తనని, ఇక్కడి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్కుమార్ ని అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుపై వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, 37వ వార్డు కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, దక్షిణ నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు ద్రోణం రాజు శ్రీ వాత్సవ్, డాక్టర్ జహీర్ అహ్మద్, మత్స్యకార సంఘాల నాయకులు గుంటూ ఆనంద్ గనగల్ల గరగయ్య, చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంతో పాటు ఆంధ్రాలోను ఎన్డీఏ పాలన

అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్

విశాలాంధ్ర - పెందుర్తి : వచ్చే ఎన్నికల్లో అటు కేంద్రంతోపాటు ఇటు ఆంధ్రాలోనూ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం కూటమి అభ్యర్థి సీఎం రమేష్ స్పష్టం చేశారు. పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గం లోని పలు ప్రాంతాలకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు పలువురు తటస్త యువకులు జనసేన పార్టీలో చేరారు. పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబుతో కలిసి వారిని కూటమిలోకి ఆహ్వానించిన రమేష్ బాబు మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలో ప్రధానిగా నరేంద్ర మోడీ, ఆంధ్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టడం ఖాయమని పేర్కొన్నారు. ప్రజల నుండి వస్తున్న స్పందన చూస్తుంటే భారీ మెజారిటీతో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నాశనం చేసిన జగన్మోహన్ రెడ్డిని ప్రజలు చీత్కరిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో జీవీఎంసీ టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, బిజెపి పెందుర్తి నియోజకవర్గం కన్వీనర్ గొర్లె రాము నాయుడు, జనసేన నాయకులు అయిత సింహాచలం, పిన్నింటి పార్వతి, సేనాపతి సోమశేఖర్, కంచిపాటి మధు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దక్షిణంలో జనసేన అభ్యర్థిగా వంశీకృష్ణ...అధికారికంగా ప్రకటన

టీడీపీ, జనసేన వర్గాల్లో తొలగిపోయిన అనిచ్ఛితి...

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : దక్షిణంలో టీడీపీ, బిజెపి కూటమి మద్దతుతో జనసేన అభ్యర్థి గా వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ అధికారికంగా ఆదివారం ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రకటించారు. పొత్తులో భాగంగా దక్షిణ నియోజకవర్గం టికెట్ ను జనసేన కు కేటాయించడంపై టిడిపిలో నెలకొన్న గందరగోళానికి తెరపడింది. ఇప్పటికే దక్షిణ నియోజక వర్గంలో ప్రచారాన్ని మొదలు పెట్టిన వంశీకృష్ణకు ఇక అధికారికంగా కూటమి ప్రకటించడంతో ప్రచారాన్ని మరింత వేగవంతం చేయనున్నారు. ఈ నియోజకవర్గంలో టికెట్ ఆశించిన టిడిపి నేత గండి బాబ్జిని టిడిపి అధినేత చంద్రబాబు బుజ్జగించిన నేపథ్యంలో ఆయనకు టిడిపి నగర అధ్యక్ష పదవి ఇటీవల అప్పగించారు. వంశీకృష్ణ గండి బాబ్జి మధ్య ఐక్యతను కుదిర్చి నేడు అధికారికంగా అభ్యర్థిత్వాన్ని ప్రకటించడంతో ఇరు పార్టీలో ఎలాంటి బేధాభిప్రాయాలు లేకుండా గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అటు పవన్ కళ్యాణ్ చంద్రబాబు రెండు పార్టీల నేతలకు దిశ నిర్దేశం చేసినట్లు తెలుస్తుంది.

గాజువాక ప్రాంతాలకు అనేక అభివృద్ధి సంక్షేమాలు అమలు చేసాం

మంత్రి గుడివాడ అమర్నాథ్

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : జివిఎంసి 87వార్డు పరిదిలోగల వడ్లపూడి గణేష్ నగర్ లో వార్డు వైసిపి నాయకులు ఇల్లపు రాము ఆధ్వర్యములో అది వారం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ప్రైవేటికరణకు వ్యతిరేకంగా వై సి పి ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు. ప్లాంట్ ను ప్రైవేట్ చేస్తున్న బీజేపీ తో టీడీపీ జనసేన కలిసి ప్రజలను, నిర్వాసితుల మోసం చేస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో కూటమికి నిర్వాసిత కాలనీ ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో ప్రగడ వేణుబాబు, కోమటి శ్రీనివాసురవు, మార్పు శేషు, దామోదరరావు, బొద్ద గోవింద, గాలి ఆనంద్, వెంకటరావు, బోండా గోవింరాజు. తదితర్లు పాల్గోన్నారు.

దానప్ప తల్లి అమ్మవారిని దర్శించుకున్న ఐటీ శాఖ మంత్రివర్యులు గాజువాక వైసీపీ అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ దంపతులు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : జీవీఎంసీ 87వ వార్డులో వడ్లపూడి కాలనీపరిదిగలోగ దుగ్గపువానిపాలెం గ్రామంలో ఉన్న శ్రీశ్రీశ్రీ దానప్ప తల్లి అమ్మవారిని ఆదివారం దర్శించుకున్న ఐటీ శాఖ మంత్రివర్యులు గాజువాక అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ దంపతులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు సేకరించారు ఈ కార్యక్రమంలో ప్రగడ వేణుబాబు, సరతన కొండలరావు, కోమటి శ్రీనివా మార్పు శేష్,ముద్దపు దామోదర్, ప్రగడ అప్పల నర సింహులు, బోద్డ గోవింద, ఇల్లపు రాము, బోండా గోవిందరాజులు, ఎస్ రమణ, గాలి ఆనంద్, డి.దానయ్య, అదిక సంఖ్యలో వైసిసి కార్యకర్తలు తదితర్లు పాల్గోన్నారు.

బీసీలకు అత్యధిక సీట్లు కేటాయించింది వైసీపీయే

90 శాతం పైగా హామీలు నెరవేర్చిన ఘనత మాదే

మంత్రి బొత్స సత్యనారాయణ

విశాలాంధ్ర - విశాఖ సిటీ : రాష్ట్రంలో అత్యధిక జనాభా శాతం కలిగిన బీసీలకు ఎక్కువ సీట్లు కేటాయించి సామాజిక న్యాయం పాటించింది వైసీపీ అని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు,తన కొడుకు రక్షణ కోసం , లోకేష్ జెడ్ ప్లస్ సెక్యూరిటీ కోసం కూటమి లో చేరారు తప్ప.. ప్రజలు కోసం కాదని విమర్శించారు. టీడీపీ 50 శాతం కూడా బలహీన వర్గాల కు ఎంపీ టికెట్ ఇవ్వ లెదని, 68 శాతం వరకు వైసీపీ ఇచ్చిందన్నారు. రాజ్యాధికారం లో భాగస్వాములు చేస్తే నే అధికారం అన్నారు.ఎక్కడీ నుండో ఇక్కడి కి తీసుకొచ్చి ఉత్తరాంధ్ర ప్రజలు ఆత్మాభిమానం తో ఆడుకుంటున్నారన్నారు. ప్రజా స్వామ్యం లో ఎవరు ఎక్కడ నుండి అయినా పోటీ చేయవచ్చన్నారు. వాలంటీర్ల విషయంలో ఎలక్షన్ కమిషన్‌కి చంద్రబాబు నాయుడు అనేక విధాలుగా ఫిర్యాదులు చేసి, పింఛన్ల ప్రక్రియను అడ్డుకున్నారని విమర్శించారు. పేదవాడి ఆకలితో కూడా కుటిల, క్షుద్ర రాజకీయాలు టిడిపి చేస్తోందన్నారు. ఆ పేదలు కి ఏమి సమాధానం చెబుతారని ప్రశ్నించారు. డి యస్ సీ ప్రకటించామని, దానిపై పిటీషన్ వేశారన్నారు. ఇప్పుడు పింఛన్లను కూడా అడ్డుకున్నారన్నారు. ఎలక్షన్ కమిషన్ ని తప్పు పట్టడం లేదన్నారు. డీఎస్సీతో 6100 మంది నిరుద్యోగులు కు అవకాశం ఉందని, ఎన్నికలు ప్రకటన కంటే ముందే అనౌన్స్ చేశామని దానిపై కూడా రాజకీయాలు చేశారని అన్నారు.వైసీపీ ప్రభుత్వం లో ప్రజలుకి పనికొచ్చే ఏ అంశం దృష్టి కి వచ్చినా అన్ని నెరవేర్చామన్నారు. మంచి జరిగితేనే ఓటు వేయండి అనే ధైర్యం జగన్ కు వుంది.. చంద్రబాబు నాయుడు చెప్పగలరా అని ప్రశ్నించారు. నవ్యాంధ్ర ప్రదేశ్ లో అవకాశం ఇవ్వండి అని తీసుకుని కులానికి, ప్రాంతానికి, కుటుంబ సభ్యులు కి న్యాయం చేశావని చంద్రబాబును విమర్శించారు. పేదవాడి భూములు దోపిడీ చేసారని .దాని ద్వారా రాష్ట్రం నష్ట పోయిందన్నారు. విశాఖ ని పరిపాలన రాజధాని గా ప్రకటిస్తే కోర్టు కి వెళ్ళారని, అమరావతి ప్రకటించి నప్పుడు వైసీపీ వారు ఎవరూ కోర్టు కి వెళ్ళ లేదని గుర్తు చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటు కరణ అనేది ఏపీ ప్రభుత్వం చేతిలో లేదని, మోడీ సమక్షంలో మా స్టాండ్ చెప్పాం.. అప్పుడు మా పై నిందలు మోడీ తో వైసీపీ కలిసి పోయింది అని... ఇప్పుడు ఎవరు ఎవరితో కలిశారని అడిగారు. వైసీపీ విశాఖ పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సి మాట్లాడుతూ, తాను గతంలో బొబ్బిలి, విజయ నగరం ఎం పి గా పోటీ చేసి విజయం సాధించినట్టు తెలిపారు. తన పుట్టిల్లు శ్రీ హరి పురం అని గుర్తు చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి విశాఖ గ్రోత్ ఇంజిన్ వంటిది. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రయత్నాలు పార్లమెంట్ లో అడ్డుకున్నను అన్నారు.స్టీల్ ప్లాంట్ సామర్థ్యం పెంచాలి ప్రభుత్వ రంగంలో కొనసాగించాలి అని డిమాండ్ చేశారు.

విశాఖ లో తూర్పు నౌకా దళం వున్న దృష్ట్యా షిప్ యార్డు కి వర్కింగ్ ఆర్డర్స్ ఎక్కువగా ఇవ్వాలి అని కోరారు. తీర ప్రాంతంలో గల మత్స్య కారులు 50 ఏళ్ల వయసులో ఉపాధికి దూరంగా వుంటారు కాబట్టి, పెన్షన్లు కోసం పార్లమెంట్ లో పోరాటం చేశాను అని గుర్తు చేశారు. విశాఖ అభివృద్ధి కి విజన్ డాక్యుమెంట్ సి ఎం జగన్ విడుదల చేశారు అని గుర్తు చేశారు. కోస్టల్ కారిడార్ ఏర్పాటు జరుగుతుంది. వైఎస్సార్ హయాంలో విశాఖ మెడికల్ హబ్ గా అభివృద్ధి చేశారు. కొత్త వైద్య కళా శాలల నిర్మాణం జరుగుతుంది. విశాఖ పి ఐ టి పరిశ్రమ రంగం అభివృద్ధి చెందింది. రైల్వే జోన్ కలగా మిగిలిపోయిందని విచారం వ్యక్తం చేశారు. విశాఖ సమస్యలు పార్లమెంట్ లో ప్రస్తావిస్తానని, ఉత్తరాంధ్ర కి విశాఖ కేంద్ర బిందువుగా అభివృద్ధి చేస్తాను అని హామీ ఇచ్చారు. విశాఖను పరిపాలన రాజధానిగా సి ఎం జగన్ అభివృద్ధి చేస్తున్నారు అని కొనియాడారు. మీడియా సమావేశంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - ఆనందపురం : దల్లి లీలావతి (57) వైఫ్ ఆఫ్ అప్పలరెడ్డి విశాఖ జిల్లా భీమిలి నియోజక వర్గం ఆనందపురం మండలం గంభీరం పంచాయతీ యాత పేట కాలేజీలో తన పెద్ద కుమారుడు ఉరి వేసుకొని చనిపోయినట్లుగా ఆనందపురం పోలీస్ స్టేషన్లో ఈ రోజు అనగా ఆదివారం నాడు పిర్యాదు చేశారు వివరాల్లోకి వెళ్తే దల్లి నారాయణరెడ్డి (40) తండ్రి దల్లి అప్పలరెడ్డి లేటు నారాయణ రెడ్డి అనే వ్యక్తి వృత్తి రీత్యా ఇందిరా గాంధీ జూ పార్క్ లో ఎలక్ట్రికల్ వేకిల్స్ డ్రైవర్ గా పనిచేస్తున్నారు వివాహితుడు ముగ్గురు పిల్లలు, భార్య భర్తలు మధ్య మనస్పర్థలు రావడం తో గత రెండు ఏళ్లుగా తన కన్న వారి ఇంటిలో ఇద్దరి కుతుర్లో ఉండగా నారాయణ రెడ్డి తన కొడుకుతో తన తల్లి దల్లి లీలావతి తో ఏతపాటి కాలనీలో నివాసం ఉంటూ భార్య పిల్లలు తన వద్ద లేరని మానసికంగా మనస్థాపానికి గురై ఈరోజు ఉదయం తన తల్లి రక్త పరీక్షలు నిమిత్తం హాస్పిటల్ కి వెళ్లడం గమనించి ఇంటి వద్ద ఎవరూ లేరని చూసుకొని ఫ్యాన్ కి ఇంటిలో ఉన్న బెడ్ షీట్ తో ఉరివేసుకొని మరణించారు అని తన తల్లి ఆనందపురం స్టేషన్ నందు ఫిర్యాదు చేయడంతో స్టేషన్ సిబ్బంది సీఐ తిరుపతిరావు ఎస్సై సంతోష్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకొని మరణించిన నారాయణరెడ్డిని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసుని సర్కిల్ ఇన్స్పెక్టర్ టీవీ తిరుపతిరావు ఆదేశాలు మేరకు సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సచివాలయాల్లోనే పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఎన్నికల కోడ్ ముగిసే వరకు ఎపిలో ఇంటింటికీ పింఛన్ల పంపిణీ ఉండదని గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ (సెర్ప్) ఉత్తర్వులు జారీ చేసింది. వాలంటీర్లతో పింఛన్లు పంపిణీ చేయవద్దని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో సచివా లయాల్లోనే పంపిణీ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల కోడ్ కారణంగా వాలంటీర్ల ద్వారా పింఛన్లు పంపిణీ చేయకూడదని స్పష్టం చేసింది. పింఛను లబ్ధిదారులు ఆధార్ లేదా ఇతర గుర్తింపు కార్డు తీసుకెళ్లాలని సెర్ప్ సూచించింది.

భారీగా బ్లాక్ మార్కెట్‌లో ఐపీఎల్ మ్యాచ్ టిక్కెట్లు...

నిర్వాహకుల తీరు పై క్రీడా అభిమానులు ఆగ్రహం...

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : పీఎం పాలెం క్రికెట్ స్టేడియం లో ఆదివారం జరిగిన ఐపిఎల్ మ్యాచ్ కు భారీగా టికెట్లు బ్లాక్ మార్కెట్లో అత్యధిక ధరలకు పలికాయి. టికెట్లు పంపిణీ ఏసిఏకు సంబంధంలేదని చెప్పిన నిర్వాహకులు తమ అనుచర వర్గానికి మాత్రం వందల సంఖ్యలో టికెట్లు అందజేశారన్న ఆరోపణలు వ్యక్తం అయ్యాయి. వైసీపీ అనుకూల ప్రతినిధులే ఏ సి ఏ పాలకవర్గంలో కీలకపాత్ర పోషించడంతో ప్రతి క్రికెట్ మ్యాచ్ టికెట్లు వారి చేతుల్లోనే సాగుతున్నాయి అన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. పేరుకే ఆన్లైన్ అమ్మకాలు, ఆఫ్ లైన్ అమ్మకాలు చెప్పినప్పటికీ వందలాది టికెట్లు వారి సిఫార్సు ఉన్నవారికే దక్కుతున్నాయని క్రీడ అభిమానులు ఆరోపిస్తున్నారు. తాజాగా ఆదివారం జరిగిన ఢిల్లీ క్యాపిటల్స్ , చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్ టికెట్లకు చాలా గిరాకీ ఏర్పడింది. స్టేడియం బ్లాక్ టికెట్స్ కు కేర్ ఆఫ్ అడ్రెస్ గా మారిందన్న ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఒక్కొక టికెట్ వేలలో బ్లాక్ మార్కెట్ కు వెళ్లడంపై దుమారం రేగింది. రూ. 1000 టిక్కెట్ 6 నుండి 7 వేల వరకు, రూ. 4000 టికెట్ 10 నుండి 16 వేల వరకు మార్కెట్ లో పలికినట్లు సమాచారం. వందల టికెట్స్ స్టేడియం పరిసర ప్రాంతాల్లో కొంతమంది చేతుల్లో నుండి బ్లాక్ మార్కెట్ కు చేరుకున్నాయని క్రీడాభినులు ఆరోపిస్తున్నారు. అధిక ధరకు మార్కెట్లో బ్లాక్ లో టికెట్లు కొనలేక క్రికెట్ ను చూడలేక పోయామని అనేక మంది క్రీడా అభిమానులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

గాయత్రిలో అస్త్రా 2024 ముగింపు వేడుకలు

విశాలాంధ్ర - విశాఖ సిటీ : గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ పీజీ కళాశాల రుషికొండ క్యాంపస్ లో గత రెండు రోజులుగా నిర్వహించిన జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ విద్యార్థి సమావేశం అస్త్రా 2024 ఆదివారంతో ముగిసింది. ఇది విద్యార్థులకు అభ్యాసం, నెట్‌వర్కింగ్, ప్రేరణ అనే ప్రధాన అంశాలుగా నిర్వహించారు. 32 కళాశాలల నుంచి 400 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. అస్త్ర 2024 యువ మేనేజ్‌మెంట్ ఔత్సాహికుల అపారమైన ప్రతిభను ప్రదర్శించింది. ఈ కార్యక్రమంలో విభిన్నమైన అధికారిక అనధికారిక కార్యకలాపాలు జరిపారు. ఔత్సాహిక విద్యార్థులకు వారి నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఒక వేదికను అందించింది. ఈ కార్యక్రమానికి ఇంటిగ్రల్ ట్రేడింగ్ లాజిస్టిక్స్ మేనేజింగ్ పార్టనర్ రాజేష్ గ్రాంధి ముఖ్య అతిథిగా విచ్చేయగా, గాయత్రీ విద్యా పరిషత్ వ్యవస్థాపక సభ్యుడు ప్రొఫెసర్ పి.వి.శర్మ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. రజని ఇతర అధ్యాపకు బృందంతో పాటు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

మండలంలో నేడు మన పోలింగ్ బూత్ - మన ఓటు

విశాలాంధ్ర - ఆనందపురం : జిల్లా కలెక్టర్ మల్లికార్జున ఆదేశాల మేరకు, ఓటర్లను మరింత చైతన్య వంతం చేసేందుకు, ఆనందపురం మండలం తాసిల్దార్ హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలో పోలింగ్ బూత్, ఇతర వివరాలు తెలియజేసేందుకు మండలంలో అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద బూత్ లెవెల్ ఆఫీసర్ల తో జన సాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో మన పోలింగ్ బూత్ మన ఓటు అనే పేరుతో ఆదివారం కార్యక్రమం నిర్వహించారు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.ఎ.మల్లిఖార్జున, జిల్లా రెవెన్యూ అధికారి మోహన్ కుమార్ సూచనలు మేరకు ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ఓటు హక్కును తప్పని సరిగా వినియోగించుకోవాలని తద్వారా ఓటింగ్ శాతం పెంపుదలకు సహకరించాలని సూచించారు.

ఏ ప్రభుత్వం తీర్చలేని సమస్య మేము తీరుస్తాం : పాశర్ల

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ 98 వార్డ్ కాంగ్రెస్ నాయకుడు పాశర్ల ప్రసాద్ తెదేపా నాయకులను దుమ్మెత్తి పోశారు. తెదేపా అధిష్టానం తమకు అనుకూలంగా ఉన్నవారికి సీట్లు కేటాయించారని అన్నారు. ఎమ్మెల్యేను కలవాలంటే ఓ రేటు, అంతకు ముందు పి.ఏ ను కలవాలంటే ఓ రేటు అన్నారు. ఓ ఎమ్మెల్యే సింహాచలం దేవస్థానం, టీచర్ పోస్ట్ లకు దండిగా దండుకున్నారని ఆ దండిన సొమ్ము స్వామివారి హుండీలో వేసి అప్పుడు ప్రజల వద్దకు ప్రచారానికి వెళ్లాలని డిమాండ్ చేశారు. ఆ సింహాద్రి అప్పన్న మమ్మల్ని తప్పక దీవించి భీమిలి నియోజక వర్గం ఎమ్మెల్యే గా గెలిపిస్తారని, అప్పుడు ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం తీర్చలేని పంచగ్రామాల సమస్యను ప్రజలకు అనుగుణంగా తీరుస్తానని పేర్కొన్నారు.

ఘనంగా నూకాలమ్మ పండుగ రాట మహోత్సవం

విశాలాంధ్ర - మాడుగుల : మాడుగులలో నూకాలమ్మ జాతర సందర్భంగా ఆదివారం ఉదయం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో అమ్మవారి ముహూర్తపు రాట మహోత్సవాన్ని నిర్వహించారు. ఆదివారం నుండి మంగళవారం కొలువు ఏర్పాటు చేసి 8వ తేదీన నూకాలమ్మ పండుగ జరిపిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చేబ్రోలు జగన్, దాసరి ఈశ్వరరావు, దొండా అప్పారావు, దొండా కొండలరావు, పొడుగు జగదీష్, పెరుముచ్చి అప్పారావు పాల్గొన్నారు.

వైసీపీలో చేరిన 50 మంది జనసైనికులు

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ 77వ వార్డు అప్పికొండ గ్రామానికి చెందిన కమల్ హాసన్, సోము నాయుడు, అర్జిలి కొండల రావు, మట్ట కొండయ్య, రవి కుమార్ తదితర 50 మంది జనసైనికులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. చీమలపల్లిలో గల మీనాక్షి కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన జీవీఎంసీ జోన్ 8 పరిధి 93, 94, 95, 96, 97, 98 వార్డుల నాయకులు కార్యకర్తలతో జరిగిన వైఎస్సార్సీపీ ఆత్మీయ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే, ఆ పార్టీ అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్ రాజ్ వారికి వైసీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో 77వ వార్డు కార్పొరేటర్ బట్టు సూర్య కుమారి, పార్టీ నాయకులు గండి రవి కుమార్, కోవిరి శివ కుమార్, ఎంపీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉరకలేసిన క్రీడా సంబరం...అన్ని దారులు స్టేడియం వైపే

సందడిగా మారిన స్టేడియం ప్రాంతాలు...

హనుమంతవాక నుండి మారికవలస వరకు తీవ్ర ట్రాఫిక్...

విశాలాంధ్ర - పీఎం.పాలేం : క్రీడా సంబరానికి తేరలేచింది. ధోని ఆటకు ఆదివారం సాయంత్రం వేళ సందడిగా మారింది. క్రికెట్ క్రీడాభిమానుల ఉరకలేసిన ఉత్సాహంతో క్రికెట్ మ్యాచ్ తిలకించేందుకు వేలాదిమంది అనేక ప్రాంతాల నుంచి తరలివచ్చారు. దారి పొడవునా క్రికెటర్ల టీ షర్టు, టోపీలు, జండాలతో క్రీడాభిమానులు కొనుగోలు చేసుకుంటూ అన్ని దారులు స్టేడియం వైపే పరుగులు తీసాయి. హనుమంతువాక నుండి మారికవలస జాతీయ రహదారి వరకు తీవ్ర ట్రాఫిక్ నెలకొంది. అడుగడుగునా పోలీసుల ఆంక్షలు నడుమ క్రీడాభిమానులు స్టేడియానికి చేరుకున్నారు. వాహనాల పార్కింగ్ కు నానాపాట్లు తప్పలేదు. స్టేడియం పరిసర ప్రాంతాలు తీవ్ర సందడిగా మారాయి. సాయంత్రం నాలుగు గంటల నుండి క్రీడాభిమానులు స్టేడియం కు చేరుకున్నారు. అనేక మంది క్రీడాభిమానులకు టికెట్లు దక్కకపోవడంతో అత్యధిక ధరతో బ్లాక్ లో కొనుగోలు చేసి మరి తమ క్రీడా స్ఫూర్తిని చాటుకున్నారు. స్టేడియం పరిసర ప్రాంతాల్లో ఆహార పదార్థాలు కూడా ధరలు ఆకాశానంటాయి. హనుమంతవాక నుండి దారి పొడవునా క్రికెట్ క్రీడా సామాగ్రి దుకాణాలు వద్ద కొనుగోలు చేసుకుంటూ యువత కేరింతల కొడుతూ ద్విచక్ర వాహనాలపై జోష్ ను ప్రదర్శించారు. అటు క్రికెట్ స్టేడియంలో కూడా అరుపుల జోరు క్రీడాభిమానుల్లో వెలువెత్తుంది. ఢిల్లీ క్యాపిటల్స్ - చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్ లో ధోని ప్రత్యేక ఆకర్షణగా నిలవడంతో క్రీడాభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. విశాఖపట్నంలోని పీఎం పాలెం ఏసిఏ విడిసిఏ అంతర్జాతీయ స్టేడియాన్ని ఇప్పటికే సుందరంగా ముస్తాబు చేశారు. ఐదేళ్ల తర్వాత విశాఖకు ఐపిఎల్ మ్యాచ్ ను కేటాయించడంతో క్రీడాభిమానులు ఆనందంలో ఊరేగిపోతున్నారు. గతంలో విశాఖలో ధోని పాక్ పై చేసిన పరుగుల వరద ను అభిమానులు ఎప్పటికీ మర్చిపోలేదు. సి ఎస్ కే మ్యాచ్ కే ఎక్కువ ఆదరణ లభిస్తుంది. ఢిల్లీ క్యాపిటల్స్, చెన్నై సూపర్ కింగ్స్, కోల్ కత్త నైట్ రైడర్స్ జట్లు గతంలో విశాఖ పిచ్ పై ఆడినవారే కావడంతో ఈ ఐపీఎల్ మ్యాచ్లపై తీవ్ర క్రేజీ నెలకొంది. విశాఖ నగరానికి చెందిన రిక్కీ భుయ్ ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో ఆడుతున్నారు స్ట క్రికెటర్ కేఎస్ భరత్ కోల్ కత్త నైట్ రైడర్స్ లో ఉన్నారు. ఎం ఎస్ ధోనీ, రిషిబ్ పంత్, సమీర్ రిజ్వి, రుతురాజ్ గైక్వాడ్, రహీన్, షేక్ రషీద్, రవీంద్ర జడేజా, మీచ్చెల్, శివం దుబే, అవినాష్ రావు, రాజవర్ధన్, దీపక్ చాహర్, ప్రశాంత్ షోలాంకి , నిశాంత్ సింధు, రచిన్ రవీంద్ర, శార్దూల్ ఠాకూర్, దేశ్ పాండే ఉన్నారు.

అమర్నాథ్ ఆదరణ దిశగా ప్రచారం

గెలుపు ధీమాతో కదం తొక్కుతున్న వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర - గాజువాక : గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అమర్నాథ్ ఆదరణ దిశగా ప్రచారం మొదలు పెట్టారు. గడచిన వారం రోజులుగా ఆయన నియోజకవర్గంలో పాదయాత్రగా ఎన్నికల ప్రచారాన్నినిర్వ హిస్తున్నారు. అన్ని వర్గాల నుంచి మద్దతు కూడ గట్టుకుని ముందుకు సాగడం లక్ష్యంగా తన ప్రచార సైలిని కొనసాగిస్తున్నారు. ఆదివారం 72వ వార్డు చినగంట్యాడ గ్రామపంచాయతీలోని మెహర్ నగర్, చైతన్య నగర్, చిన్నగంట్యాడ తదితర ప్రాంతాల్లో ఈ వార్డు వైసిపి ఇన్చార్జి సిరట్ల వాసు ఆధ్వర్యంలో అమర్నాథ్ ఎన్నికల ప్రచారం చేపట్టారు . అంతకుముందు 87 వార్డులోని ఇల్లపు రాము నేతృత్వంలో, వరప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ, 1989 నుంచి 1994 వరకు తన తండ్రి గుడివాడ గురునాధరావు ఈ ప్రాంత అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. ముఖ్యంగా పాఠశాల భవనాలు కమ్యూనిటీ హాల్స్ నీటి సరఫరా విద్యుత్ సరఫరా వంటి మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు. అలాగే గడిచిన ఐదు సంవత్సరాలలో ఎమ్మెల్యే నాగిరెడ్డి గాజువాక అన్ని విధాల అభివృద్ధి చేశారని చెప్పారు. పరిశ్రమల శాఖ మంత్రిగా ఈ ప్రాంతానికి పలు పరిశ్రమలను తీసుకొచ్చారని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో తనకున్న సత్సంబంధాలను ఉపయోగించి ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని తన ప్రచారం లో ప్రజలకు భరోసా ఇచ్చారు. సంక్షేమ%శీ%, అభివృద్ధికి గుడివాడ కుటుంబం ఈ ప్రాంతానికి చేసిన మేలును గుర్తించుకొని ఈ ఎన్నికలలో తనను గెలిపించాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, నియోజకవర్గం ఇన్చార్జి తిప్పలు దేవన్ రెడ్డి, కార్పొరేటర్ రాజాన రామారావు, పి ధనలక్ష్మి, ఎస్ విజయ, సాయి, పి.శ్రీనివాస్, సంతోష్, రెడ్డి జగన్నాథం, రాజాన వెంకటరావు, రామకృష్ణారెడ్డి ఉరుకూటి అప్పారావు, గాజువాక ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ధనాల ఉమ, దీప్తి,విజయ, నరసింగ రావు, సిరశపల్లి శ్రీనివాసరావు, ధనలక్ష్మి, భవాని, నాగమణి, వరలక్ష్మి, జానకమ్మ, నాయుడు, రామకృష్ణ, మొల్లి చిన్న తదితరులు పాల్గొన్నారు.

దక్షిణంలో వంశీకృష్ణ విస్తృత ప్రచారం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : దక్షిణ నియోజకవర్గం, 29 వార్డులో, రామ జోగిపేట లో జనసేన, టీడీపీ, బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ విస్తృత ఎన్నికల ప్రచారాన్ని నిర్వ హించారు. అడుగు అడుగునా హారితులు తో అపూర్వ మహిళలు స్వాగతం పలికారు. వంశీకృష్ణ శ్రీనివాస్ అఖండ విజయమే ధ్యేయంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. 29వ వార్డు, రామజోగిపేట, దండుబజార్, పెంటవీధి, బుజింగరావు పేట, ఆంటోనీ నగర్ ఏరియాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. స్వరాంధ్రప్రదేశ్ రావాలంటే ఉమ్మడి ప్రభుత్వం రావాలి అన్నారు. ఆ ఏరియా ప్రజలు వంశీ కృష్ణ అడుగుడుగునా హారతులు పట్టారు , తెలుగుదేశం, జనసేన, బీజేపీ కార్యకర్తలు ఉత్సాహంతో ప్రచారం చేసారు. వార్డ్ లో ప్రతి గడప కు వెళ్లి స్థానిక ప్రజలకు ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు గాజు గ్లాసు కు ఓటు వేయాలని, ఎంపీ అభ్యర్థి శ్రీ భరత్ కి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక కూటమి శ్రేణులు తో పాటు అధిక సంఖ్యలో మహిళలు ,అభిమానులు పాల్గొన్నారు. ఈ ప్రచారంలో 29వ వార్డు జనసేన వార్డు అధ్య క్షులు శ్రావణ్, టీడీపీ వార్డు అధ్యక్షులు ఉరికూటి గణేష్, బీజేపీ వార్డు అధ్యక్షులు దుండి త్రినాధ రావు, బీజేపీ పార్టీ ముఖ్య నాయకులు, అత్తిలి శంకరరావుగారు, రాంకుమార్, జనసేన పార్టీ ముఖ్య నాయకులు శివప్రసాద్ రెడ్డి, టీడీపీ నాయకులు పొడుగు కుమార్, బుచ్చా రామి రెడ్డి, వానపల్లి ఫణి కుమారి, తెలుగుదేశం, జనసేన, బిజెపి, వార్డు అధ్యక్షులు, మహిళా కార్యకర్తలు, అభిమనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఫేర్‌వెల్ వేడుకలు

విశాలాంధ్ర - పెందుర్తి : స్థానిక శ్రీ చైతన్య స్కూల్లో ఆదివారం 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుక ఘనంగా జరిగింది. స్థానిక శాంతి కళ్యాణ మండపంలో జరిగిన ఈ వేడుకలను ముఖ్య అతిథులుగా విచ్చేసిన రీజనల్ ఇంచార్జ్ మహమ్మద్ అలీ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సూచనలు సలహాలు ఇచ్చి శుభాశీస్సులు తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ పి. తారకేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి కళాశాల స్థాయికి అడుగుపెట్టే సమయం ఎంతో విలువైనదని పోటీ ప్రపంచానికి తగ్గట్టుగా విద్యార్థులు సాధన చేయాలని తెలుపుతూ 10వ తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆశీర్వదించారు. ఉత్తరాంధ్ర పాఠశాల ఏ జీ ఎం ఎం వి సురేష్, వైజాగ్ జోన్ అకడమిక్ కోఆర్డినేటర్ ఎల్. రాజేష్ విద్యార్థులకు శుభాశీస్సులు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు సంస్కృతి కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ ఎస్. వి గోవిందరావు, సి బ్యాచ్ ఇంచార్జ్ ఎం.ఆర్.వి శేషగిరి, అసిస్టెంట్ డీన్ హాఫసా, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచమంతా శుభ శుక్రవారం ఆచరణ

విశాలాంధ్ర - కొమ్మది : ప్రపంచమంతా శుభ శుక్రవారం ఏసుక్రీస్తు శిలువలో మరణించిన దినాన్ని ఆచరించారు. అలాగే నెతన్య బోయపాలెం చర్చిలో పాల్గొన్న విశ్వాసులు భక్తి శ్రద్ధలతో ఆరాధించారు. ఈ రోజు అలాగే ఈస్టర్ పండుగ మరణించిన యేసయ్యా తిరిగి లేచాడు అనే వేడుక సంతోషముగా భక్తులతో బోయపాలెం సంఘములో ఆచరించారు. ముఖ్యముగా యేసుక్రీస్తు మరణం మరల ఆయన తిరిగి లేవడం అనేది ఒక ప్రత్యేకమైన సందేశం. దేవుడు మనుషుల్ని ప్రేమిస్తున్నాడు క్షమిస్తున్నాడు ఆదరిస్తున్నాడు అలాగనే ఒకరినొకరు ప్రేమించుకుని క్షమించుకుని కలిసి ముందుకు వెళ్లాలి.ఇది ఒక మతము కాదు గాని హృదయములో నుంచి వచ్చే ప్రేమ అయి ఉండాలని యేసయ్య తన సందేశాన్ని ఇస్తున్నాడు,ఈ దయ ఈ ప్రేమ ప్రతి మనిషిలో ఉన్నప్పుడు అందరూ జయిస్తారు ప్రతి కీడును జయిస్తారు మేలు క్షేమము అందరికీ కలుగుతుంది.